




'మా నమ్మకం నువ్వే జగనన్న'

ప్రజాశక్తి-ఉలవపాడు: మండల పరిధిలోని బద్దిపూడి ,కృష్ణాపురం సచివాలయ పరిధిలో శుక్రవారం"మా నమ్మకం నువ్వే జగనన్న" ఆంధ్రప్రదేశ్ కి జగన్ ఎందుకు కావాలనే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీడీఓ ఎల్.చెంచమ్మ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా కీర్తిశేషులు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వాలంటీర్లు, గృహసారథులు, కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి జగనన్న మళ్లీ ఎందుకు ముఖ్యమంత్రికావాలి అనే ఆవశ్యకతపై వివరించారు. ఈ కార్యక్రమంలోసర్పంచి కూనం అనిల్ కుమార్ రెడ్డి, వైఎస్ఆర్సిపి మండల పార్టీ అధ్యక్షులు నన్నం పోతురాజు, నాయకులు చేజర్ల శ్రీనివాస్ రెడ్డి, వైస్ ఎంపీపీ దాసరి రమణయ్య, సచివాలయం కన్వీనర్ చీరే సుధాకర్ రెడ్డి, సుబ్బరామిరెడ్డి, మోటుపల్లి సురేష్, నక్క గంగరాజు, నక్క శీను వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.


కరపత్రాలు ఆవిష్కరిస్తున్న దృశ్యం

ఫోన్ పే పేరుతో పక్కా మోసం..

-చిల్లర దుకాణాలే టార్గెట్

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

మోసానికి కాదేది అనర్హం అన్నట్లుగా ఏమాత్రమూ అప్రమత్తం లేకపోతే కుచ్చుటోపి పెట్టి.వాళ్ల అధికమయ్యారు. ఆ కోవలోనే ఓ యువకుడు చిల్లర దుకాణాలను టార్గెట్ చేసుకొని ఫోన్ పే పేరుతో పక్కా మోసాలకు పాల్పడుతున్నాడు. ఆ వివరాల్లోకి వెళితే.... నెల్లూరు పట్టణం ఎన్టీఆర్ నగర్ లోనీ పలు దుకాణాల్లో కేవలం పామాయిల్, ఫ్రీడమ్ ఆయిల్ ప్యాకెట్లు తీసుకొని



ఫైల్‌ఫొటో

ఫోన్ పే చేస్తున్నానంటూ దుకాణ యజమానికి చెప్పి ఫోన్ పే అయిందంటూ వెళ్లిపోతున్నాడు. అయితే ఫోన్ పే పంపించి ఉంటాడని అనుకున్నారు. తీరా అకౌంట్లో చూసుకుంటే డబ్బు జమ కాకపోవడంతో మోసపోయామని తెలుసుకునే లోపే నెంబర్ ప్లేట్ లేని తన ద్విచక్ర వాహనంలో ఉడాయి స్తున్నాడు. ఓ దుకాణంలో తొమ్మిది ప్యాకెట్లు, మరో దుకాణంలో ఏడు ప్యాకెట్లు వంట ఆయిల్ తీసుకొని ఫోన్ పే చేశానంటూ అలాంటి మోసానికి పాల్పడటంతో ఈ విషయం ఆ నోట ఈ నోటా బయటపడింది. దీంతో పలు దుకాణ దారులు అదే వ్యక్తి మాకు కూడా మోసం చేశారని వాపోతున్నారు. కేవలం వంట ఆయిల్ మాత్రమే తీసుకొని ఇలా చేస్తుండటంతో తక్కువ మొత్తానికి పోలీసులను ఆశ్రయించలేక బాధ పడు తున్నారు. ఇలాంటి ఘరానా మోసగాళ్లపై దుకాణ దారులు నిఘా పెట్టి ఫోన్ పే యాప్ లో పంపిన నగదు జమ అయిందో లేదో చూసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అలాగే నెంబర్ ప్లేట్ లేని ద్విచక్ర వాహనంలో తిరుగుతున్న ఆ యువకుడునీ పోలీసులు గుర్తించి చర్యలు తీసుకోవాలని దుకాణ దారులు కోరుతున్నారు.

జిఐఎస్ సర్వే త్వరితగతిన పూర్తి

ప్రజాశక్తి-నెల్లూరు

ఏ పి ఎ స్ పి డి సి ఎల్ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జిఐఎస్ సర్వే (వ్యవసాయ విద్యుత్ సర్వీస్‌ల (ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ సరఫరా లైన్లు, సర్వీసులను జియో ట్యాగింగ్ చేయడం)త్వరితగతిన పూర్తి చేయాలని ఎపి దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.శివప్రసాద్‌రెడ్డి పిలుపు నిచ్చారు. శుక్రవారం నగరంలోని విద్యుత్ భవన్‌లోని స్కాడ సమావేశ మందిరంలో కావలి డివిజన్ అధికారులతో రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి తిరుపతిలోని విద్యు త్ సంస్థ కార్పొరేట్ కార్యాలయ సిఏంఓ కోటేశ్వరరాజు ధర్మణ్ణని పాల్గొన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ కె.శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ కావలి డివిజన్ లోని కొన్ని సెక్షన్స్ వెనుకబడి ఉన్నాయని వారు వెంటనే పూర్తి చేయాలని అందరు కలిసికట్టుగా సమిష్టి కృషి తో చేస్తే ఫలితాలు బాగా వస్తాయన్నారు. ఈ నెలాఖరి లోగా


మాట్లాడుతున్న అధికారులు

జిఐఎస్ సర్వే ని పూర్తిచేయాలని తెలిపారు. వ్యవసాయ విద్యుత్ నగదు బదిలీ పథకం (డిబిటి) ను యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలని తెలిపారు. జి.ఐ.ఎస్. సర్వే, డీబీటి రైతులు సేవింగ్స్ బ్యాంక్ అకౌంట్ పూర్తిచేసే ప్రతి యూనిట్ అకౌంటబులిటీ లోకి వస్తుందని అది సంస్థకు చాలా మేలు చేకూరిస్తుందన్నారు. ఒక యూనిట్ విద్యుత్ కొనాలంటే దాదాపు చాలా ఖర్చు చేసి కొంటున్నామని వృథా కాకుండ చూడవలసిన బాధ్యత ప్రతి ఉద్యోగి పై ఉందన్నారు. రైతులు కూడా మా సిబ్బంది సహకరించి మీ సేవింగ్స్ బ్యాంక్ అకౌంట్ వివరాలు ఖచ్చితమైన ఇవ్వాలని తెలిపారు. గవర్నమెంట్ వారు మీ అకౌంట్ లో డబ్బులు జమ చేయాలంటే మీ బ్యాంక్ అకౌంట్ వివరాలు కరెక్ట్ గా ఉన్నప్పుడే అకౌంట్ లో జమ అవుతుందని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చే ఉచిత విద్యుత్ ప్రతి సర్వీసుకు వర్తిస్తుందని కావున మీరు మ్యాండేటరీ ఫారం,ఆధార్ కార్డ్ మరియు బ్యాంక్ అకౌంట్ డీటెయిల్స్ ఖచ్చితమైనవిగా ఇవ్వాలని తెలిపారు. రైతులు సేవింగ్స్ బ్యాంక్ అకౌంట్ తో ఇవ్వాలని తెలియచేశారు. రైతులకు ఇంకా ఏమైనా సందేహాలు ఉంటే సంబంధిత సెక్షన్ ఆఫీస్ లో వివరాలు తెలుసుకోవచ్చున్నారు. ప్రతి ఒక్క సర్వీసు బిల్లింగ్ ఐఆర్‌డిఏ స్కానింగ్ ద్వారా బిల్లింగ్ జరగాలని అలా బిల్లింగ్ జరిగితే ఖచ్చితమైన రీడింగ్ తో బిల్లు వినియోగదారులకు అందజేయవచ్చుని తెలిపారు. డిస్కామ్ లో ఐ.టి. విభాగాన్ని బలోపేతం చేశామని త్వరలో ప్రతి ఉద్యోగికి లాగిన్స్ ఇస్తున్నామని తెలిపారు.న్యూ మీటర్స్ కు ట్రాకింగ్ ఏర్పాటు చేశామని ఇక ప్రతి మీటర్ ట్రాకింగ్ సిస్టమ్ తోనే రిలీజ్ చేస్తారన్నారు. ఇక ప్రతి మీటర్ కు అకౌంటబులిటీ ఉంటుందన్నారు. డివిజన్ లో బకాయిలు చాల ఎక్కువగా ఉన్నాయని బకాయిలు వెంటనే వసూలు చేయాలని ఆదేశించారు. డి.సి.లిస్ట్ పక్కాగా చేయాలని లేనిచో చర్యలు తప్పవని తెలిపారు. డి.సి.లిస్ట్ గడువు లోగా పూర్తి చేసి రెవెన్యూ కార్యాలయానికి పంపని వారికి షోకాజ్ నోటీస్ లు జారీచేయాలని ఎస్.ఈని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా సూపరింటెండింగ్ వి. విజయన్, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ మురళి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టెక్నికల్ శేషాద్రి బాలచంద్ర, కావలి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.ఎస్.వెంకట్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ కృష్ణమోహన్,రవి చంద్ర, శంకరయ్య, అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్ బొబ్బిలి సురేఖ, అసిస్టెంట్ ఇంజనీర్స్, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ విజయ లక్ష్మీ పాల్గొన్నారు.





.ఘోర రోడ్డు ప్రమాదం ముగ్గురు దుర్మరణం

ప్రజాశక్తి-కావలి రూరల్

నెల్లూరు జిల్లా జాతీయ రహదారి పరిధిలోని చెన్నాయపాలెం క్రాస్ రోడ్డు వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ముగ్గురు దుర్మరణం చెందారు. ఈ సంఘటన శుక్రవారం చోటుచేసు కుంది.పోలీసుల సమాచారం మేరకు.. విజయవాడలోని భవానిపురంలో నివాసముంటున్న బైపాని జీవన్ కుమార్, భార్య సునీత ఆదిలిదంగా హైదరాబాదులోని గౌలిగూడ సమీపంలో నివాసముంటున్న మహంకాళి లక్ష్మినరసింహారావు కుమార్తెకు జరిపిన వివాహమైంది. తిరుమల దర్శనకు ఈనెల 19వ తేదీ వెళ్లి తిరిగి విజయవాడకు రెండు కార్లలో వెళుతున్నారు. ఒక కారులో వధువు వరుడుతో మరో ఇద్దరు ఉన్నారు. అదే విధంగా మరో కారులో వధువుల తల్లిదండ్రులు, మరో ఇద్దరు వస్తున్నారు. మార్గమధ్యమైన మద్దూరు పాడు జాతీయ రహదారి చెన్నాయ పాలెం క్రాస్ రోడ్డు వద్ద బైపాని జీవన్ కుమార్ కారు వేగంగా నడుపుతూ వస్తున్నారు. రోడ్డు మార్గంలో ఉన్న మద్దూరు పాడు గ్రామానికి చెందిన కరకమిట్ల సుబ్బమ్మను (64) కారుతో ప్రమాదవశాత్తు ఢీ కొట్టారు. దీంతో ఆమె అక్కడికక్కడే మతి చెందింది. అదే ప్రమాదంలో ముందు ఆగి ఉన్న కంటైనర్‌ను కారు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో కారులో డ్రైవింగ్ చేస్తున్న బైపాని జీవన్ కుమార్ (50) మహంకాళి సునీత (50) అక్కడికక్కడే దుర్మరణం చెందారు. బైపాని నీలిమ, మహంకాళి లక్ష్మి, నరసింహారావులకు తీవ్ర గాయాలయ్యాయి. వీరిని చికిత్స నిమిత్తం కావలి వైద్యశాలకు తరలించారు. ఎస్ఐ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

టిడ్కో గృహాల పంపిణీపై సమీక్ష

ప్రజాశక్తి- నెల్లూరు అర్బన్

నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్ల పరిధిలో టిడ్కో గృహాల్లో అన్ని మౌలిక వసతులు కల్పించి వచ్చే ఏడాది జనవరి చివరకల్లా లబ్ధిదారులకు అందజేసే విధంగా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని పార్లమెంట్ సభ్యులు ఆదాల ప్రభాకర్ రెడ్డి సూచించారు. ఈ మేరకు శుక్రవారం ఎంపి ఆదాల ప్రభాకర్ రెడ్డి కార్పొరేషన్ కార్యాలయాన్ని సందర్శించారు. మేయర్ స్రవంతి జయవర్ధన్, కమిషనర్ వికాస్ మర్మత్ లతో వివిధ అభివృద్ధి పనులపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడ్కో గృహాలను లబ్ధిదారులకు అందించే ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ ఎంపి, మేయర్ ల సూచనల మేరకు టిడ్కో గృహ సముదాయాల్లో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించి, లబ్ధిదారులకు త్వరితగతిన అందజేసేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనుమతులు లేని కట్టడాలను సచివాలయాల వారీగా గుర్తించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. నగర పాలక సంస్థ



పరిధిలోని గుర్తించిన రోడ్ల మరమ్మతు పనులను చేపట్టి, యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలియజేశారు. నెల్లూరు నగర మేయర్ గా రెండు సంవత్సరాలు పదవీకాలాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా కార్పొరేషన్ కార్యాలయం ఆవరణలో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన కేక్ ను ఎంపి ఆదాల ప్రభాకర్ రెడ్డి కట్ చేశారు. మేయర్ గా రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న మేయర్ పొట్లూరి స్రవంతిని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి అభినందించారు. అనంతరం విజయ డెయిరీ ఛైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి కేకును కట్ చేసి మేయర్ దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో నగర పాలక సంస్థ వివిధ పలువురు కార్పొరేటర్లు, కో ఆప్షన్ మెంబర్లు, అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

యాంటిబయాటిక్ సొంతగా వాడితే దుష్ఫలితాలు

ప్రజాశక్తి-నెల్లూరు

వైద్యుని సలహా,సూచనలు లేకుండా ఎటువంటి యాంటిబయాటిక్ మందులు సొంతగా వినియోగించరాదని, మితిమీరిన యాంటిబయాటిక్స్ మందులు వాడటం వల్ల 'యాంటిమైక్రోబయల్ రెసిస్టెన్స్' కు దారి తీసి తీవ్ర దుష్ఫలితాలు సంభవిస్తాయని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం.పెంచలయ్య పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రపంచ యాంటిమైక్రోబయల్ అవగాహన వారోత్సవాలను పురస్కరించుకొని నగరంలో ర్యాలీని నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం నుంచి ప్రభుత్వ బీబీడి కళాశాల వరకు నిర్వహించిన ఈ ర్యాలీని డిఎంఅండ్‌హెచ్ఓ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాంటిబయాటిక్స్ పట్ల ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన లేకపోవడం వల్ల అతిగా వినియోగించి ప్రాణాలపైకి తెచ్చుకుంటారన్నారు. యాంటిబయాటిక్స్ అతిగా వినియోగించడం వల్ల



కలిగే దుష్ఫలితాలను ప్రజలకు వివరించి చైతన్య పరచాలన్నారు. అదే సమయంలో పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ ర్యాలీలో డిఎల్ఎటిఓ డాక్టరు ఖాదర్‌వల్లి, డిపిఎం డాక్టరు రమేష్, డాక్టర్ నవీన్, డాక్టరు ప్రమోద్, డాక్టర్ నవీన్‌కృష్ణ, డిమో బి.శ్రీనివాసరావు, డిఎంఅండ్‌హెచ్ఓ కార్యాలయ సిబ్బంది, యుపిహెచ్‌సి ఆరోగ్య సిబ్బంది , ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎంఎల్ఎపై ఇంటూరి ఫైర్

ప్రజాశక్తి-కందుకూరు:పట్టణంలోని రోడ్ల దుస్థితి, మౌలిక వసతులు సరిగాలేక ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయంపై తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు, స్థానిక ఎమ్మెల్యే పై మండిపడ్డారు. పురపాలక శాఖ మంత్రిగా పనిచేసి కూడా కందుకూరు పట్టణ అభివద్ధి గురించి సరిగా పట్టించుకోలేదని మహీధర్ రెడ్డిని ఉద్దేశించి విమర్శలు చేశారు.బాబుష్యూరిటీ – భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని పట్టణంలోని 25 వ వార్డు డి.వి.నగర్, గుర్రంవారిపాలెం ప్రాంతాల్లో శుక్రవారం ఉదయం నిర్వహించారు. మినీ మేనిఫెస్టో పథకాలను వివరిస్తూ, ఇంటింటికి తిరిగి ష్యూరిటీ బాండ్లను నాగేశ్వరరావు అందజేశారు.ఆయాచోట్ల సిమెంటు రోడ్లు లేకపోవడం, మట్టి రోడ్లపై గుంతలు ఏర్పడి నీళ్లు నిలిచి ఉండడం, అనేక చోట్ల సైడ్ కాలువలు లేకపోవడంపై ఇబ్బందులు పడుతున్నట్లు స్థానికులు నాగేశ్వరరావు కు తెలిపారు. మహీధర్ రెడ్డి 2019 లో ఎమ్మెల్యేగా గెలిచాక తమ ప్రాంతానికి ఒక్కసారి కూడా రాలేదని, వైసీపీ ప్రభుత్వంలో తమ సమస్యలు పట్టించుకున్న వారే లేరని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. కొద్దిపాటి వర్షం కురిసినా, రోడ్లన్నీ బురదమయంగా మారుతున్నాయని తెలిపారు. వర్షాకాలంలో రోడ్లపై కనీసం నడవడానికి కూడా ఇబ్బందిగా ఉందన్నారు. ముఖ్యంగా డంపింగ్ యార్డ్ కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానికులు చెప్పారు. విపరీతంగా పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలు, కరెంటు ఛార్జీలతో బతుకు భారంగా మారిందని పలువురు మహిళలు నాగేశ్వరరావుతో చెప్పారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వంలో వేసిన సిమెంటు రోడ్లు తప్ప, వైసీపీ ప్రభుత్వంలో కొత్తగా చేసిందేమీ లేదన్నారు. స్థానిక ఎమ్మెల్యే, మంత్రిగా పనిచేసిన సమయంలో ఇతర వ్యవహారాలు చక్కబెట్టుకోవడం తప్ప కందుకూరు అభివద్ధిపై దష్టి పెట్టలేదని విమర్శించారు. గడిచిన నాలుగున్నర ఏళ్లలో కనీసం వార్డుల్లో పర్యటించకుండా ముఖం చాటేశారని విమర్శించారు. కందుకూరు నియోజకవర్గంలో ఈసారి అధికార పార్టీకి పరాభవం తప్పదని, అత్యధిక మెజారిటీతో గెలిచి చరిత్ర సష్టిస్తామని నాగేశ్వరావు ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శీను, వార్డు అధ్యక్షుడు గుర్రం మాల్యాద్రి, నాయకులు పిడికిటి రఘునాధరావు, గుర్రం మల్లికార్జున, మురకొండ రామారావు, పెంట్రాల సుబ్బారావు, తొట్టెంపూడి వెంకటేశ్వర్లు, మాదాల మాలకొండయ్య, గొంది హరికష్ణ, పొడపాటి సురేష్, పెంట్రాల అన్వేష్, నవులూరి మాలకొండయ్య, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు..


మాట్లాడుతున్న ఇంటూరి

వర్షం రాకతో రైతుల్లో ఆనందం

ప్రజాశక్తి-కందుకూరు: నియోజకవర్గంలో నాలుగు రోజులుగా కురుస్తోన్న వర్షాలకు రైతులు అనందగా ఉన్నారు. పంటలు ఆశాజనకంగా కనిపిస్తున్నాయి. ఇటీవల వేసిన మినుము, మిర్చి, శనగ, పొగాకు వంటి వాణిజ్య పంటలకు ఈ వర్షం ఎంతో లాభ సాటిగా ఉంటుందని రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మొన్నటి వరకు ఎండిపోయే దశలో ఉన్న పంటలకు ఈ వర్షం వలన ఊరట లభించిందని రైతులు ఆనందంగా ఉన్నారు. పశువులకు ఈ వర్షం వల్ల తాగు నీరు, పశుగ్రాసం దొరికే అవకాశం ఏర్పడిందని రైతులు చెప్పారు.

వైసీపీ పాలనలో పేదరికం మాయం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు:వైసీపీ ప్రభుత్వ పాలనలో పేదరికం మాయమైందని కన్వీనర్ ఉప్పల శంకరయ్య గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని చిన్నచెరుకూరు సచివాలయంలో వై ఏపి నీడ్స్ జగన్ కార్యక్రమం జరిగింది. మండల అభివద్ధి అధికారి ప్రత్యూష, ఇఓపిఆర్డి నారాయణ రెడ్డిల పర్యవేక్షణలో జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఉప్పల శంకరయ్య గౌడ్, జగనన్న సచివాలయ కమిటీ ఇన్‌ఛార్జీ తలమంచి సురేంద్ర బాబు, వైసిపి నాయకులు కోడూరు విష్ణువర్ధన్ రెడ్డి, సుధీష్ రెడ్డి, పాల్గొన్నారు. ఈ సందర్భంగా శంకరయ్య గౌడ్, సురేంద్ర బాబులు మాట్లాడు తూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాల విప్లవాన్ని సష్టించారన్నారు. ముఖ్యం గా బీసీలు, మైనార్టీలు, ఎస్సీ, ఎస్టీ, అగ్రవర్ణాల్లో నిరుపేదల జీవితాల్లో జగన్మోహన్ రెడ్డి వెలుగు లు నింపారని తెలిపారు. అంతే కాకుండా అవి నీతి, వివక్షకు తావు లేకుండా పౌర సేవలను డోర్ డెలివరీ చేయడంతో పాటు మూడు ప్రాంతాల ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడేలా మూడు రాజధానులను జగన్ ప్రకటించారని చెప్పారు. కార్యక్రమం లో వైసీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, సచి వాలయం కన్వీనర్లు, గహ సారథులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



బాబు ష్యూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ

ప్రజాశక్తి-కందుకూరు :వైసిపి అధినేత జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పేదప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను, పడుతున్న కష్టాలను తెలుసుకొని వారికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని కందుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు సూచనమేరకు పందలపాడు గ్రామంలో ఇంటింటికి తిరిగి "బాబు ష్యూరిటీ – భవిష్యత్తుకు గ్యారంటీ" కరపత్రాలు పంపిణీ చేసినట్లు నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే తెలిపారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన తరువాత చంద్రన్న ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట వేసేవిధంగా సంక్షేమ పథకాలు రూపొందించారని తెలియజేశారు. కార్యక్రమంలో పందలపాడు గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ వర్ల నరేష్, పోలింగ్ బూత్ కన్వీనర్ వర్ల రాజేష్ బాబు , కందుకూరు నియోజకవర్గం తెలుగుయువత కార్యదర్శి వర్ల కిషోర్ బాబు , పిల్లిపోగు జయకుమార్ , గోచిపాతల రూబేను , వర్ల రాజా తదితరులు పాల్గొన్నారు.


ప్రచారం చేస్తున్న దృశ్యం

రాష్ట్ర హ్యాండ్ బాల్ జట్టుకు టిఆర్ఆర్ కళాశాల విద్యార్థులు

ప్రజాశక్తి-కందుకూరు : టిఆర్ఆర్ ప్రభుత్వ కళాశాలలో ఇంటర్ రెండవ సంవత్సర చదువుతున్న పి.శాంతి (సీనియర్ ఎంపీసీ) కే .వెంకట సాయి సీనియర్ (హెచ్ ఇ సి) ఈ నెల 16 నుండి 18వ తేదీ వరకు కర్నూల్ లో జరిగిన రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలలో పాల్గొని ప్రకాశం జిల్లా బాలికల జట్టు ఫైనల్ కు చేరింది. పశ్చిమగోదావరి జిల్లాపై ఆడి రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానం సాధించి సిల్వర్ మెడల్ సాధించారు. ఈ బాలికల జట్టులో టి ఆర్ ఆర్ కళాశాల విద్యార్థినులు పి శాంతి, కే ఇస్తేరమ్మ ,.పివి దీపిక,. జి సిరి పాల్గొన్నారు. ఈ పోటీలలో మంచి ప్రతిభ కనబరిచి ఆంధ్ర జట్టుకి పి శాంతి ఎంపికైంది. బాలుర విభాగంలో కె.వెంకట సాయి ప్రతిభ కనబరిచి రాష్ట్ర హ్యాండ్ బాల్ జట్టుకి ఎంపికైనాడు. వీరు త్వరలో హర్యానా రాష్ట్రంలో జరుగు 67వ జాతీయస్థాయి హ్యాండ్ బాల్ పోటీలలో ఆంధ్ర జట్టు తరఫున పాల్గొంటారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ కె. నాగేశ్వరరావు, కళాశాల పీడీ సుబ్బారావు , అధ్యాపకులు ,విద్యార్థినీ విద్యార్థులు అభినందనలు తెలిపారు.


టి ఆర్ ఆర్ కళాశాల విద్యార్థులు

సమ్మెను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-కందుకూకు: అర్బన్ అంగన్‌వాడీ ప్రాజెక్టు సమావేశం రాజేశ్వరి అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా కార్యదర్శి ఎస్. కె రహంతున్నీసా మాట్లాడుతూ డిసెంబర్ 8వ తేదీ రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడి సమస్యల కోసం సమ్మె జరుగుతుంది. ఈ సమ్మెలో కందుకూరు అర్బన్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడి టీచర్లు, ఆయాలు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఆరవ తేదీ అంబేద్కర్ విగ్రహాలకు వినతి పత్రాలు ఇవ్వాలని కోరారు. లబ్ధిదారులతో సమావేశాలు ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అంగన్వాడీ నాయకులు అనురాధ, ఉమామహేశ్వరి, మస్తానమ్మ , సంఘం నాయకులు ఎం పద్మ ,కందుకూరు అర్బన్ ప్రాజెక్టు అంగన్వాడీలు పాల్గొన్నారు. అంగన్వాడి యూనియన్ గౌరవాధ్యక్షుడు ఎస్.కెగౌస్ మాట్లాడుతూ తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడిల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరారు.



మాట్లాడుతున్న దృశ్యం

పాఠశాలలో ఉప విద్యాశాఖాధికారి తనిఖీ

ప్రజాశక్తి-కందుకూరు:స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను 2023- 24 అకాడమిక్ తనిఖీలో భాగంగా ఉప విద్యాశాఖ అధికారి ఎ. శ్రీనివాసరావు శుక్రవారం తనిఖీ చేశారు. బందానికి ప్రత్యేకమైన సూచనలు సలహాలు ఇచ్చారు. ప్రత్యేక తనిఖీ అధికారిగా నియమించబడిన మాచవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాల్యాద్రి తరగతి గదుల్లో విద్యార్థులను సందర్శించి వారి సామర్థ్యాలను పరిశీలించారు. ప్రత్యేక తనిఖీ అధికారి అయిన మాల్యాద్రి వారి ఉపాధ్యాయ తనిఖీ బందం పిల్లల నోటు పుస్తకాలు, వర్క్ బుక్స్ అలాగే ఇప్పటివరకు ఎంతమంది ఉపాధ్యా యులు సిలబస్ పూర్తి చేసింది క్షుణ్ణంగా పరిశీలిం చారు. ఆయన వెంట పాఠశాల ప్రధానోపా ధ్యాయురాలు కె.ద్వారకా రాణి ఉన్నారు.



'మా నమ్మకం నువ్వే జగనన్న

ప్రజాశక్తి-కందుకూరు :ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే". కార్యక్రమం కందుకూరు మండలం జి మేకపాడు గ్రామ సచివాలయం – పరిధిలో"మా నమ్మకం నువ్వే జగనన్న" ,"ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కా వా ల ం టే ' ' కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహిం చారు.ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి సూచనతో స్థానిక వైఎస్సార్సీపీ నాయకులు, అభిమానులతో కలసి కీర్తిశేషులు ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి వైసిపి జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు మాట్లాడారు.కార్యక్రమంలో ఎంపిడిఓ,ఇఓఅర్‌డి, కందుకూరు రూరల్ మండల కన్వీనర్ గంగవరపు వెంకటరావు, చీమల వెంకట రాజా, తొట్టెంపూడి శ్రీనివా సులు,మాధవరావు, జి మేకపాడు సర్పంచ్ గుడిపాటి బ్రహ్మయ్య, మాజీ సర్పంచ్ బూసి రెడ్డి నాగేశ్వర్ రెడ్డి, వాలంటీర్లు పాల్గొన్నారు.



నూతన దంపతులకు ఆశీర్వాదం

ప్రజాశక్తి-గుడ్లూరు:గుడ్లూరు పోస్ట్మాస్టర్ మేకల సతీష్ ఆధ్వర్యంలో ఆయన బావమరిది కస్తూరి హర్షవర్ధన్ ధనలక్ష్మి నూతన దంపతులను కందుకూరు శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి వారి స్వగహానికి చేరుకుని ఆశ్వీరదించారు. నూతన దంపతులు చిరకాలం ఆనందంగా జీవితాన్ని గడపాలని ఎమ్మెల్యే దీవించారు.

ఆహార పొట్లాలు అందజేత

ప్రజాశక్తి-కందుకూరు:ఆకలికి అందరూ బంధువులే అనే నినాదంతో కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకి ఐ.ఎఫ్.సి ఫౌండేషన్ కందుకూరు వారి ఆధ్వర్యంలో శుక్రవారం దాతల సహా యంతో కందుకూరులో నిస్సహాయులైన కొంతమంది వద్ధులను గుర్తించి వారికి భోజనాల ప్యాకెట్లు అందిం చడం జరిగింది.తమ సామాజిక బాధ్యతగా సహాయం అందించారు.

ప్రజాసంక్షేమమే సిఎం ధ్యేయం

ప్రజాశక్తి-కందుకూరు

రాష్ట్రంలో జరుగుతున్న సంక్షేమం పేదరికం పై విజయం సాధించింది అని జెసిఎస్ కో ఆర్డినేటర్ ముప్పవరపు కిషోర్ అన్నారు. కందుకూరు జనార్దన కాలనీ సచివాలయం వద్ద నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం లో భాగంగా పాల్గొని మాట్లాడుతూ నీతి ఆయోగ్ నాలుగు రోజుల క్రితం ఇచ్చిన నివేదిక ప్రకారం ఆంధ్రప్రదేశ్ లో 2015-2018 లో 16.64 గా ఉన్న పేదరికం 2019-2021 నాటికి పేదరికం 6.06 స్థాయికి చేరుకుంది. ఈ సభకు మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ శ్రీనివాస రావు అధ్యక్షత వహించారు ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అభివద్ధి ఎంత ముఖ్యమో సంక్షేమం కూడా అంతే అవసరం అని భావించారు. సచివాలయం కన్వీనర్ నగళ్ళ నారయ్య, షేక్ మస్తాన్ వలీ మాట్లాడుతూ కందుకూరు మున్సిపాలిటీ పరిధిలోని శాసనసభ్యులు మానుగుంట మహిధరరెడ్డి సంకల్పంతో ప్రజలకు అవసరమైన అభివద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాలను అందిస్తున్నారు.కా ర్యక్రమం లో సచివాలయం కన్వీనర్ ఎలికా పద్మ భూషణ్, బి సి సెల్ జిల్లా అధ్యక్షులు జాజుల కోటేశ్వరరావు, యువజన కార్యదర్శి గణేషం గంగిరెడ్డి, షేక్ బికారి, షేక్ రహీం, తలపనేని గోపి, తదితరులు పాల్గొన్నార


కిట్లు అందజేస్తున్న దృశ్యం

సీజనల్ వ్యాధులపై అప్రమత్తం

ప్రజాశక్తి-నెల్లూరు

జిల్లా వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని జిల్లా మాలేరియా అధికారిణి ఈ.హుస్సేనమ్మ పిలుపు నిచ్చారు. శుక్రవారం ఆమె ఫ్రైడే..డ్రైడే కార్యక్రమంలో భాగంగా కోటమిట్ట యుపిహెచ్‌సి పరిధిలోని కామాటి వీధి ప్రాంతంలో లారా సర్వే, ఫీవర్ సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతంలో లార్వాను గుర్తించి ఆశా కార్యకర్తలకు, ఎఎన్ఎంలకు లార్వా సర్వే సక్రమంగా నిర్వహించాలని, అదే సమయంలో ఫీవర్‌తో బాధపడుతున్న వారిని గుర్తించి రక్త పరీక్షలు నిర్వహించాలన్నారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో దోమల వద్ధి చెందకుండా చూడాలని, దోమ తెరలు వాడాలని ప్రజలకు వివరించారు. వర్షాకాలం లో నీటి నిల్వలను గుర్తించి వాటిని తొలగించుకోవాలని, లేని పక్షంలో దోమలు వృద్ధి చెంది జ్వరాల భారిన పడాల్సి వస్తుందన్న విషయాన్ని ఇంటి యజమానులకు తెలియజేసి పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. జ్వరములు గుర్తించిన యెడల వెంటనే సంబంధిత వైద్యాధికారి తెలియచేసి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు, ఈ కార్యక్రమములో కోటమిట్ట కోర్డినేటర్ తిరుపతయ్య, మలేరియా సూపర్ వైజర్ శ్రీధర్, మలేరియా హెల్త్ అసిస్టెంట్ నంద కుమార్, ఆశా కార్యకర్తలు, ఎఎన్ఎం లు పాల్గొన్నారు.

టిడ్కో గృహాలను లబ్ధిదారులకు అందించండి

ప్రజాశక్తి- నెల్లూరు సిటీ

నెల్లూరు నగర పాలక సంస్థ పరిధి అల్లీపురంలోని టిడ్కో గృహాల్లో అన్ని మౌలిక వసతులు కల్పించి వచ్చే ఏడాది జనవరి నాటికి లబ్ధిదారులకు అందజేయాలని పార్లమెంట్ సభ్యులు ఆదాల ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. కార్పొరేషన్ కార్యాలయాన్ని శుక్రవారం ఆయన సందర్శించి మేయర్ స్రవంతి, కమిషనర్ వికాస్ మర్మత్‌లతో వివిధ అభివద్ధి పనులపై చర్చించారు. ఈ సందర్భంగా ఎంపి, మేయర్ మాట్లాడుతూ టిడ్కో గృహాలను లబ్ధిదారులకు అందించే ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ ఎంపి, మేయర్ ల సూచనల మేరకు టిడ్కో గృహ సముదాయాల్లో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించి, లబ్ధిదారులకు త్వరితగతిన అందజేసేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనుమతులు లేని కట్టడాలను సచివాలయాల వారీగా గుర్తించి చర్యలు తీసుకుంటామన్నారు. నగర పాలక సంస్థ పరిధిలోని గుర్తించిన రోడ్ల మరమ్మతు పనులను చేపట్టి, యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటా మన్నారు.కార్యక్రమంలో నగర పాలక సంస్థ వివిధ డివిజనల్ కార్పొరేటర్లు, కో ఆప్షన్ మెంబర్లు, ప్రజా ప్రతినిధులు, అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నిధుల మళ్లింపు అన్యాయం



ప్రజాశక్తి-కావలి : కేంద్ర ప్రభుత్వం కులాంతర వివాహాలకు ఇచ్చే నిధులను "కళ్యాణమస్తు"కు రాష్ట్ర ప్రభుత్వం మళ్లించడం అన్యాయమని దళిత సంఘాల సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి పేర్కొన్నారు. ఈ మేరకు దళిత సంఘాల సమితి ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్‌డిఒ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. అనంతరం ఆర్‌డిఒ డి.శీనా నాయక్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా దళిత సంఘాల సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి దళిత గిరిజనులకు సంబంధించిన కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులను జగనన్న సొంత పథకాలకు దారి మళ్లించుకుంటున్నారన్నారు. అందులో భాగంగానే కులాంతర వివాహం చేసుకున్న జంటలకు రూ.లక్ష చొప్పున 2021 నుంచి 2023 వరకు కేంద్ర ప్రభుత్వం రూ.150 కోట్లు సాంఘిక సాధికార పథకం కింద అంబేద్కర్ ఆశయాలను జోడించి కులాంతర వివాహాలు చేసుకున్న వారిని ప్రోత్సహించాలని, ఏటా వంద కోట్ల రూపాయలు కేంద్రం నుంచి వస్తున్నాయన్నారు. అవి 2018 నుంచి 2023 వరకు ఒక్క పైసా కూడా కులాంతర వివాహం చేసుకున్న జంటలకు ఒక్క పది పైసలు కూడా ఇవ్వలేదన్నారు. ఇప్పుడు కళ్యాణమస్తు పథకంలో అనేక నిబంధనలు పెట్టి 10వ తరగతి పాసై ఉండాలని 4చక్రాల బండి ఉండకూడదని 3 ఎకరాలకు మించి భూమి ఉండకూడదని, 200 యూనిట్లు కరెంటు వినియోగించకుండా ఉండాలని పేర్కొంటూ ఈ పథకానికి కోత పెట్టారని తెలియజేశారు. కులాంతర వివాహం చేసుకున్న జంటలను కూడా అవమానంగా మాట్లాడి, అంబేద్కర్ ఆశయాలను దెబ్బ తీశారని పేర్కొన్నారు. ఈ విధంగా చేయడం అన్యాయమని, దళిత గిరిజనులకు సంబంధించిన నిధులు వారికే కేటాయించాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలియజేశారు. బ్రహ్మయ్య, ముఖ్య మోహన్‌రావు, వెంకటరత్నం, మందా కృష్ణయ్య, జరుగుమల్లి విజయరత్నం పాల్గొన్నారు.

గర్భిణుల వివరాలు నమోదు చేయాలి



ప్రజాశక్తి-ఉదయగిరి : గర్భిణుల నమోదు 100శాతం ఉండాలని గండిపాలెం వైద్యాధికారిణి డాక్టర్ ఎం.శివకల్యాణ పేర్కొన్నారు. శుక్రవారం గండిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య కార్యకర్తలు ఎంఎల్‌హెచ్‌పిలతో నెలసరి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎఎన్‌ఎంలు ఎంఎల్‌హెచ్‌పిలు సచివాలయ పరిధిలో మూడు నెలలు లోపు గర్భిణులను నమోదు 100శాతం డేటాను ఆర్‌సిహెచ్ పోర్టల్‌లో నమోదు చేయాలన్నారు. ప్రధానమంత్రి మాతృత్వ వందన కార్యక్రమంలో భాగంగా మొదటిసారి గర్భం దాల్చిన వారికి రెండవ కాన్పులో ఆడపిల్లను జన్మించిన వారికి రూ.5వేలు ఆర్థికంగా చేస్తున్నట్లు తెలిపారు. అటువంటి వారి వివరాలు వారి బ్యాంకు వివరాలు ఎఎన్‌ఎంలు త్వరగా అందజేయాలన్నారు. అనంతరం ఎఎన్‌ఎంల ఎంఎల్‌హెచ్‌పిల రికార్డులు రిపోర్టులను పరిశీలించారు. సిహెచ్‌ఒ సిహెచ్ శివకుమార్, ఆరోగ్య విస్తరణ అధికారి కలసాని వెంకటసుబ్బయ్య, ఆరోగ్య పర్యవేక్షకులు చెన్నయ్య ఎంఎల్‌హెచ్‌పిలు నాగార్జున, సురేష్, రాజేశ్వరి, మేరీ, ఆరోగ్య కార్యకర్తలు అరుణమ్మ, శ్రీనివాసులు, రత్నాని, బాలుడు మనసులలి, ఎఎన్‌ఎంలు విజయకుమారి, షర్మిల దేవి పాల్గొన్నారు.

రైతుల వద్ద నుంచి ధృవపత్రాలు స్వీకరణ



ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలో జాతీయ రహదారి నాలుగు లైన్ల నిర్మాణం కోసం పడమటినాయుడుపల్లి, రాజాపాలెం, మంచులూరు గ్రామాల రైతుల భూమిని భూసేకరణ చట్టం కింద ఆత్మకూరు ఆర్‌డిఒ మధులత జిల్లాల నోటీసులు అందజేశారు. అందులో భాగంగా శుక్రవారం ఆమె తహశీల్దార్ కార్యాలయంలో ఆయా గ్రామాల్లో భూముల కోల్పోతున్న రైతుల వద్ద నుంచి భూములకు సంబంధించిన డి ఫారాలు, పాస్ పుస్తకాలు, టైటిల్ డీడ్స్ సేకరించారు. పరిహారం ఎంత చెల్లించాలని మొదటి రైతులను అడుగగా ఎకరానికి రూ.10లక్షలు చెల్లించాలని రైతులు కోరారు. ప్రభుత్వ మార్కెట్ ధర ప్రకారం చెల్లిస్తామని ఆమె చెప్పారు. ప్రస్తుతం ప్రయివేట్ వ్యక్తులు అధిక ధరలు పెట్టి భూములు కొనుగోలు చేస్తున్నారన్నారు. ఈ విషయమై ప్రభుత్వానికి నివేదిక పంపుతామన్నారు. ఆమెవెంట తహశీల్దార్ ఆనంద్ రావు ఉన్నారు.

మొక్కలు నాటిన ఎన్‌సిసి కేడెట్లు

ప్రజాశక్తి-కావలి : "ఎన్‌సిసి డే" వారోత్సవాల సందర్భంగా శుక్రవారం కావలి పాతఊరులోని అర్బన్ హెల్త్ సెంటర్ ఆవరణలో, పాతఊరు పురపాలక సంఘ ఉన్నత పాఠశాలకు చెందిన ఎన్‌సిసి కేడెట్ మణిమేడి, చేపన, నేరేడు, నీళ్ళచెట్ల మొక్కలను నాటారు. కార్యక్రమంలో హెల్త్ సెంటర్‌కు చెందిన డాక్టర్ వి.వి.పోదరి పాల్గొని, ఎన్‌సిసి కేడెట్స్‌ను ఉద్దేశించి మాట్లాడుతూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించే బాధ్యతను తీసుకోవాలన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.సుబ్బారావు మాట్లాడుతూ మొక్కలను నాటడం, స్వచ్ఛభారత్, అభియాన్, రక్తదానం, ఎయిడ్స్ అవేర్నెస్ వంటి సేవా కార్యక్రమాలను అలవాటుగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఎన్‌సిసి అధికారి మస్తాన్ వల్లి, హవల్దార్ బ్రిజ్ పాల్ రానా, తోకల వెంకటేశ్వర్లు, హెల్త్ సెంటర్ స్టాఫ్ యూనస్, సునీల్ పాల్గొన్నారు.

గిరిజనుల కంటి వెలుగు 'వెన్నెలకంటి'

ప్రజాశక్తి-కావలి : గిరిజనుల కంటి వెలుగు వెన్నెలకంటి రాఘవయ్య అని ప్రముఖ సామాజిక ఉద్యమ కార్యకర్త ఎం.మాల్‌కొండయ్య తెలిపారు. శుక్రవారం ముసునూరు గిరిజన సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల ఆవరణలో స్వాతంత్ర్య సమర యోధుడు, పద్మభూషణ్ వెన్నెల కంటి రాఘవయ్య 42వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ జె.వి.సుబ్బయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రికార్డులు పారదర్శకంగా ఉండాలి

ప్రజాశక్తి-కోవూరు : సహకార సొసైటీలో రికార్డులు, రిజిష్టర్ల నిర్వహణ పారదర్శకంగా ఉండేలా సంబంధిత సొసైటీ సిబ్బంది ప్రత్యేక దృష్టి పెట్టాలని డిసిఎం. తిరుపతయ్య తెలిపారు. కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న పడుగుపాడు సహకార సొసైటీ సమావేశ మందిరంలో శుక్రవారం కోవూరు సహకార బ్యాంక్ పరిధిలోని సొసైటీ కార్యదర్శులకు అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ రమేష్, మల్లికార్జున, సహకార బ్యాంక్ మేనేజర్ సుధాకర్, కృష్ణ, పడుగుపాడు సహకార సొసైటీ సిఇఒ గోవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

వీరబ్రహ్మేంద్రస్వామి జయంతి వేడుకలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు పట్టణంలోని బైపాస్ రోడ్ సెంటర్లో వెలసి ఉన్న శ్రీశ్రీశ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవస్థానంలో శుక్రవారం స్వామివారి జయంతి సందర్భంగా దేవాలయంలో ఘనంగా పలు కార్యక్రమాలు నిర్వహించారు. మొదట స్వామి వారి, అమ్మవారి విగ్రహాలకు ప్రత్యేక పూల అలంకరణ చేసి ఇక్కడికి విచ్చేసిన భక్తుల ద్వారా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం 100మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

జనసేనకు విశేష ఆదరణ

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్ : జనసేన చేపడుతున్న జనం కోసం జనసేన కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తుందని జనసేన జిల్లా అధ్యక్షుడు చెన్నారెడ్డి మనుక్రాంత్ రెడ్డి, నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్ బాబులు పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని 8, 10వ డివిజన్ల పరిధిలోని బాలాజీ నగర్ మసీదు సెంటర్ నుంచి సీతారామ్ దొంక మీదుగా జనం కోసం జనసేన జరిగింది. జనసేన రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కొట్టే వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి షేక్ ఆలీమ్, నగరప్రధాన కార్యదర్శి సంజర్, డివిజన్ ఇంచార్జ్ శ్రీనివాస్ ముదిరాజ్ తదితరులున్నారు.

అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్ : నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 26వ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్లో 83 లక్షల రూపాయల నిధులతో శుక్రవారం రూరల్ ఇన్‌చార్జి ఆదాల ప్రభాకర్ రెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఎంపి ఆదాల ప్రభాకర్ రెడ్డి అభివృద్ధి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.

పూడికతీత పనులు చేపట్టాలి

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ : నగర వ్యాప్తంగా కురుస్తున్న వర్షాలకు రోడ్లపై వర్షపు నీరు చేరి వాహన చోదకులకు ఇబ్బంది కలుగకుండా తగిన చర్యలు తీసుకోవాలని నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ సంబంధిత అధికారులను ఆదేశించారు. నగరంలోని పలు ప్రాంతాలలో శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. నగరపాలక సంస్థ ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట రమణ తదితరులున్నారు.

సిపిఎం సానుభూతి పరుడు రమణయ్య మృతి

ప్రజాశక్తి-నెల్లూరు : మట్టెంపాడు గ్రామానికి చెందిన సిపిఎం సానుభూతిపరుడు దండు రమణయ్య అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సమాచారం తెలుసుకున్న సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బత్తల కృష్ణయ్య, అల్లాడి గోపాల్, ఆలూరు తిరుపాలు పలువురు నాయకులు ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుని కుటుంబానికి శాఖ సభ్యులు సిహెచ్ పెంచలయ్య, చెరుకూరి రమణయ్య, బిరుదోలు వేలు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

స్వల్పకాలిక వరి రకాలను ఎంచుకోవాలి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : రైతులు స్వల్పకాలిక వరి రకాలను ఎంచుకోవాలని వ్యవసాయ శాఖ అధికారి విని శిరీష రాణి సూచించారు. శుక్రవారం మండలంలోని కోడూరు బిట్-1, 2, పేడూరు, సౌత్ ఆములూరు రైతు భరోసా కేంద్రాలలో నీటి యాజమాన్య పద్ధతులపై అవగాహన కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు శ్రీ, దయానా, ఏఈఒ హరిబాబు, రైతులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమ్మె నోటీసు అందజేత

ప్రజాశక్తి-అనంతసాగరం

రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేస్తుందని, డిసెంబర్ 8వ తేదీ నుండి సమ్మెలో పాల్గొంటున్నట్లు శుక్రవారం ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఒ పద్మావతికి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్, సిఐటియు నాయకులు కలిసి సమ్మె నోటీసును అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి అన్వర్ బాషా మాట్లాడుతూ 8వ తేదీ నుండి అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు సమ్మెలో పాల్గొంటున్నారని సమ్మె సందర్భంగా అనంతసాగరం ప్రాజెక్టు పరిధిలోని ఏ అంగన్‌వాడీ సెంటర్ కూడా పనిచేయవన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్‌వాడీల సమస్యలను పరిష్కారం చేయకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. గత శాసనమండలి సమావేశంలో అంగన్‌వాడీల సమస్యలు చర్చకు వచ్చినప్పుడు అంగన్‌వాడీ యూనియన్ నాయకులతో చర్చలు జరిపి వారి సమస్యలను పరిష్కరిస్తామని రాష్ట్రా శిశు సంక్షేమ శాఖ



సిడిపిఒకు సమ్మె నోటీసు అందజేస్తున్న నాయకులు

మంత్రి ప్రకటించినా ఇంతవరకు చర్చలు జరపలేదన్నారు. అలాగే ఎన్నికల ముందు జగన్మోహన్ రెడ్డి అంగన్‌వాడీలకు తెలంగాణ కంటే ఎక్కువ జీతాలు పెంచుతామని చెప్పి ప్రస్తుతం మాట మార్చారని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్‌వాడీలకు గ్రాడ్యూటీ, పెన్షన్ సౌకర్యం, కనీస వేతనం రూ.26వేలు అమలు చేయాలని చెప్పిన ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వివిధ రకాల యాప్‌ల పేరుతో అంగన్‌వాడీలపై పనిభారం పెంచుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం లబ్ధిదారులకు ఇచ్చే వైఎస్ఆర్ సంపూర్ణ పోషక పదార్థాలు నాణ్యత లోపించిన వాటిని అంగన్‌వాడీ సెంటర్లకు సరఫరా చేస్తున్నారని తెలిపారు. అలాగే ఎఫ్ఆర్ఎస్ యాప్, మూడు యాప్‌లను రద్దుచేసి ఒకే యాప్ విధానంలో అమలు చేయాలని కోరారు. రిటైర్డ్ అయిన అంగన్‌వాడీలకు పెన్షన్ సౌకర్యం కల్పించాలన్నారు. అనేక నెలలుగా బకాయిలు ఉన్న అంగన్‌వాడీ సెంటర్ల అద్దెలను, 2017 నుండి ఆగి ఉన్న టిఎ, ఇతర బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ మెనూ ఛార్జీలను పెంచి, ప్రభుత్వమే గ్యాస్ సప్లయి చేయాలని కోరారు. అంగన్‌వాడీలకుండే సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర వ్యాప్తంగా జరిగే సమ్మెలో ప్రతిఒక్క అంగన్‌వాడీ టీచర్, ఆయాలు పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అనంతసాగరం ప్రాజెక్టు అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు నాగమణి, లక్ష్మి, సునీత, నూర్జహా, స్వరూప, తదితరులు పాల్గొన్నారు.

మహాధర్నా విజయవంతానికి పిలుపు

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

విజయవాడలో 27, 28వ తేదీలలో జరిగే మహాధర్నాను అందరూ పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా సిఐటియు అధ్యక్షులు టివివి ప్రసాద్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని సిపిఎం కార్యాలయంలో ఇందుకూరుపేట ఆటో కార్మికులు, ఆశా వర్కర్స్, అంగన్‌వాడీ వర్కర్స్‌తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సిఐటియు అధ్యక్షులు టివివి ప్రసాద్ మాట్లాడుతూ రవాణారంగ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని ముఖ్య నినాదంతో విజయవాడలో కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఇందుకూరుపేట మండలం నుంచి పెద్దఎత్తున అందరూ పాల్గొని మహాపడావో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. కార్మికులందరి సమిష్టి కృషితో విజయం



మాట్లాడుతున్న సిఐటియు జిల్లా అధ్యక్షులు టివివి ప్రసాద్

వైపు అడుగులు వేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ఆటో కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మారిబోయిన రాజా, సిఐటియు మండల అధ్యక్షులు మురళి, మండల సిఐటియు గౌరవ అధ్యక్షులు చాన్‌బాషా, సిపిఎం మండల కార్యదర్శి మైపాటి కోటేశ్వరరావు, కోనేటి వెంకయ్య, ఆటో కార్మికులు దగ్గు మనోహర్, దయాసాగర్, నరసింహ, సీనయ్య, అంగన్‌వాడీ వర్కర్స్, ఆశా వర్కర్స్, మిడ్డేమీల్స్ వర్కర్స్ తదితరులున్నారు.

దీర్ఘకాలిక వ్యాధులకు మందులు తప్పనిసరి

ప్రజాశక్తి-కోవూరు : దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే రోగులు క్రమంతప్పకుండా మందులు వాడుకోవాలని ఇనమడుగు ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ సిహెచ్ నిరంజన్ అన్నారు. కోవూరు పంచాయతీ పరిధిలోని 3వ సచివాలయం ప్రాంతంలో శుక్రవారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం విద్యార్థులను పరీక్షించి కార్యకర్తలకు పలు సూచనలు చేశారు. ఎంఎల్‌హెచ్‌పి షాలినీ, ఆరోగ్య పర్యవేక్షకులు ఇలియాజ్, ఎఎన్ఎం పుష్పలత, చంద్రకిరణ్, తదితరులున్నారు.

సీనియర్స్ మార్గదర్శకంగా ఉండాలి

ప్రజాశక్తి - కావలి : సీనియర్ విద్యార్థులు, జూనియర్ విద్యార్థులకు మార్గదర్శకంగా ఉండాలని డిబిఎస్ ఇంజినీరింగ్ కళాశాల కరస్పాండెంట్ దామిశెట్టి సుధీర్‌నాయుడు పేర్కొన్నారు. శుక్రవారం డి.బి.ఎస్. ఇంజినీరింగ్ కళాశాలలో "ఫ్రెషర్ డే" వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సీనియర్ విద్యార్థులు, జూనియర్ విద్యార్థులకు అన్ని విషయాల్లో ఆదర్శంగా నిలిచి, వారితో సోదరభావంతో స్నేహపూర్వకంగా మెలుగుతూ విద్యా విషయాలలో వారికి సహాయ సహకారాలు అందించాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.వి.రావు మాట్లాడుతూ సీనియర్ విద్యార్థులు జూనియర్, విద్యార్థులకు ఇచ్చే స్వాగత పార్టీ ఈ ఫ్రెషర్స్ డే అన్నారు. జూనియర్ విద్యార్థులు, సీనియర్ విద్యార్థులను అనుసరించి మంచిమార్గంలో పైనుంచి మంచి భవిష్యత్ ఏర్పరచుకోవాలని ఉద్బోధించారు. కార్యక్రమంలో కళాశాల పరిపాలన అధికారి జి.రమేష్ బాబు, అన్ని విభాగాల అధిపతులు, అధ్యాపకులు, ప్రథమ, ద్వితీయ సంవత్సర విద్యార్థులు పాల్గొన్నారు.



నృత్యం చేస్తున్న విద్యార్థినులు

బాధిత కుటుంబాలకు చేయూత

ప్రజాశక్తి-విడవలూరు : రామతీర్థంలో ఇటీవల జరిగిన రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా పార్లపల్లి గ్రామానికి చెందిన సర్వేపల్లి కార్తీక్, బండ్ల కళ్యాణ్ కుమార్ సముద్ర స్నానానికి వెళ్లి మృతి చెందారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎంఎల్‌ఎ నలపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద కుటుంబానికి రెండు లక్షల రూపాయలు రెండు కుటుంబాలకు రూ.4 లక్షల చెక్కులను శుక్రవారం బాధిత కుటుంబాలకు అందజేశారు. బాధితులను ఓదార్చి అదేవిధంగా తనతండ్రి నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి చారిటబుల్ ట్రస్ట కుటుంబానికి రూ.50వేలు చొప్పున అందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పూండ్ల అచ్యుత్ రెడ్డి, మండల గౌరవ అధ్యక్షులు నవీన్ రెడ్డి, మండల కన్వీనర్ గోవర్ధన్ రెడ్డి, పాశం శ్రీహరిరెడ్డి, జనార్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

సంగంలో ఎంఎల్‌ఎ కోటంరెడ్డి పర్యటన



ప్రజాశక్తి-సంగం : మండలంలోని తనస్వంత గ్రామమైన పడమటిపాలెంలో శుక్రవారం నెల్లూరు రూరల్ ఎంఎల్‌ఎ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పర్యటించారు. రేపటి నుండి ప్రారంభమయ్యే 33రోజుల లక్షమందిని కలిసే కార్యక్రమంపై స్వగ్రామంలోని తన తల్లిదండ్రుల చిత్రపటాలకు నమస్కరించుకుని ఆశీర్వాదం తీసుకుని, ఆలయాల్లో పూజలు నిర్వహించారు. అనంతరం ఎంఎల్‌ఎ చిన్నాన్న గ్రామ సర్పంచ్ కోటంరెడ్డి బాలకృష్ణారెడ్డితో కాసేపు చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేపటి నుండి 33రోజుల పాటు లక్ష మందిని కలిసే కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. మాజీసిఎం చంద్రబాబు నాయుడుపై వైసిపి ప్రభుత్వం దుర్మార్గపు కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేయాలని చూసిందని హైకోర్టు పూర్తి బెయిల్ మంజూరు చేసిందని తెలిపారు. ప్రజలు రాబోయే ఎన్నికల్లో ఓటు వేసే ముందు గత టిడిపి ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి పనులు చూసి టిడిపికి ఓటువేయాలని కోరారు.

పాఠశాలలో నాగుపాము కలకలం

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయతీ కొత్తూరు గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాల ఆవరణంలో శుక్రవారం నాగుపాము కలతలం రేపింది. శుక్రవారం ఉదయం 10 గంటల సమయంలో పాఠశాల ఆవరణంలో నాగుపాము బుసలు కొడుతుండటంతో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయిని శారద గమనించి స్థానికులకు సమాచారం తెలిపింది. స్థానిక యువత సంఘటన స్థలానికి చేరుకొని పాముని హతమార్చారు. భయాందోళనలతో గురైన పిల్లలు ఊపిరి పీల్చుకున్నారు.

వైసిపి నుంచి వలసల పర్వం : బొల్లినేని

ప్రజాశక్తి-ఉదయగిరి : వైసిపి ప్రభుత్వానికి పతనం మొదలైందని, అందులో భాగంగా టిడిపి తీర్థం పుచ్చుకునేందుకు వైసిపినేతల పర్వం ప్రారంభమైందని మాజీ ఎఎంసి చైర్మన్ మన ఫౌండేషన్ అధినేత మన్నేటి వెంకటరెడ్డి పేర్కొన్నారు. స్థానిక టిటిడి కళ్యాణ మండపంలో టిడిపి లోకి వైసిపి ముస్లిం నేతల స్వాగత పరిచయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు బొల్లినేని వెంకటరామారావు మాట్లాడుతూ నియోజకవర్గ ఆర్యవైశ్య సంఘం నుండి 400మంది పార్టీలోకి రావడం సంతోషదాయకమన్నారు. నియోజక వర్గంలో గతం నుంచి కూడా ఆర్యవైశ్యులు ఏ పార్టీకి మద్దతు తెలుపుతారో ఆ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని తెలియజేశారు. ఆర్యవైశ్యులు, ముస్లిం, మైనార్టీలు ఏకకాలంలో టిడిపి తీర్థం పుచ్చుకోవటం, సంపూర్ణ మద్దతు తెలియజేయడం శుభ పరిణామమన్నారు. నియోజకవర్గ నలు మూలల నుంచి ఎన్నడూలేని విధంగా వ్యాపార వర్గాలైన ఆర్యవైశ్యులు రావడం టిడిపికి నూతన ఉత్సాహాన్ని తెచ్చి పెట్టిందన్నారు. మన్నేటి వెంకట రెడ్డి చెప్పినట్టు ఆర్యవైశ్య సంఘ నాయకులకు వెన్నంటి ఉంటానని ప్రతిసమస్యలో తోడుగా ఉండాలని హామీనిచ్చారు. వైసిపి



మాట్లాడుతున్న మాజీ ఎంఎల్‌ఎ బొల్లినేని రామారావు

ప్రభుత్వంలో చేస్తున్న అరాచకాలకు ప్రతిదీ ప్రభుత్వం రాగానే లెక్క సరి చేస్తామన్నారు. వార్డు సభ్యుడు కానీ వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త రాజగోపాల్ రెడ్డికి పోలీసుల సర్వీసులు కల్పించడం ఏమిటని మండిపడ్డారు. గతంలో పొరపాటు చేశామని ఈసారి కార్యకర్తలు నాయకులు దగ్గరగా ఉండి పార్టీకి పూర్వ వైభవం తీసుకువస్తామన్నారు. ఆర్యవైశ్య నాయకులు గూడూరు వెంకటేశ్వరరావు, ముస్లిం మైనారిటీ నాయకులు షేక్ రియాజ్, ఈజే ఆనందరావు, నెల్లూరు పార్లమెంటరీ వాణిజ్య విభాగం అధ్యక్షులు టిడిపి దర్శి హరికృష్ణ, శకునాలపల్లి టిడిపి యువ నాయకులు పాలగిరి మహేష్ రెడ్డి, మాజీ ఎఎంసి చైర్మన్ చంద్రా మధుసూదన్, మండల అధ్యక్షులు బయన్న, సయ్యద్ సజీల్, బొజ్జ నరసింహులు, నల్లిపోగు నరసింహులు, రాజాగడియాల్చి కరీం పాల్గొన్నారు.

మేకపాటిని కలిసిన ముస్లిం మతపెద్దలు

ప్రజాశక్తి-ఉదయగిరి

స్థానిక సమస్యల పరిష్కారం కోసం మసీదు, ముస్లిం మత పెద్దలు జిల్లా కోఆప్షన్ సభ్యులు వైసిపి మండల అధ్యక్షులు గాజుల తాజుద్దీన్ ఆధ్వర్యంలో మేకపాటి రాజగోపాల్ రెడ్డిని కలిసి సమస్యలను వివరించారు. శుక్రవారం ముస్లిం మైనారిటీ సోదరులు గాజుల తాజుద్దీన్ నాయకత్వంలో సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డిని బ్రాహ్మణపల్లిలోని క్యాంపు కార్యాలయంలో కలిసి మైనారిటీ సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్న వైసిపి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం గండిపాళెం రోడ్డులో అడవిని తలపిస్తున్న ముస్లిం శ్మశానాన్ని శుభ్రపరచి అభివృద్ధి పరచడానికి చర్యలు తీసుకోవాలన్నారు. స్పందించిన మేకపాటి రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ వెంటనే ఉదయగిరి ముస్లిం



సోదరుల శ్మశానం అభివృద్ధికి అంచనా ఎస్టిమేట్‌కు పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా నియోజకవర్గం కేంద్రం ఉదయగిరిలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో డయాలసిస్ సెంటర్ ప్రారంభించడానికి కలెక్టర్‌తో మాట్లాడానని, తొందరలోనే డయాలసిస్ కేంద్రం ప్రభుత్వం ప్రారంభిస్తుందని తెలిపారు. ముస్లిం మైనారిటీ మసీదుల ఇమామ్‌లు, కమిటీ నాయకులు ఇస్మాయిల్, హుమాయూన్, పఠాన్ అన్వర్, మొగల్ గఫూర్‌బేగ్, నకీబ్ మొహమ్మద్ కరీం, దర్వేష్ మొహిద్దీన్, ఖాజీ ఖాన్, షర్ఫుద్దీన్, మట్ల లక్ష్మయ్య, మట్ల రామయ్య పాల్గొన్నారు.

వ్యక్తిగత సమాచారం ఉండాలి

ప్రజాశక్తి-ఉదయగిరి : ప్రతీ విద్యార్థి వ్యక్తిగత సమాచారం ఉపాధ్యాయుల వద్ద ఉండాలని ఎంఇఒ-2 తోట శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మాసాయిపేట మెయిన్ పాఠశాలను సందర్శన చేసి ఈ సందర్భంగా ఆయన అన్ని తరగతుల విద్యార్థుల పఠన అభ్యసన సామర్థ్యాలను నైపుణ్యాలను పరిశీలించి విద్యార్థుల సామర్థ్యాలు



నైపుణ్యాలు వారి తరగతి స్థాయి కంటే ఎక్కువగా ఉన్నవని ప్రధానోపాధ్యాయులు జి.అనురాధను అభినందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జి అనురాధ పాల్గొన్నారు.



నాణ్యతలేని ఆహార పదార్థాలపై అవగాహన

ప్రజాశక్తి-వరికుంటపాడు

స్థానిక ప్రాథమిక పాఠశాలలో ఎపి కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు కె.తిరుపాల్ ఆదేశాల మేరకు శుక్రవారం ఫోరం రాష్ట్ర ఇసి మెంబర్ చల్లగాలి వెంకటమోహన్ ఆధ్వర్యంలో ప్రస్తుత పరిస్థితుల్లో నాణ్యత ప్రమాణాలు లేని ఆహార పదార్థాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తినే ఆహార పదార్థాలు, పరిశుభ్రత, పెద్దలను గౌరవించే విషయాలపై ఉపాధ్యాయులు అవగాహన కల్పించాలన్నారు. అలాచేయడం వల్ల విద్యార్థులు ఆరోగ్యవంతంగా విద్యావంతులుగా తయారవుతారన్నారు. విద్యార్థులు నాణ్యతలేని పదార్థాలను కొనుగోలు చేసి ఆరోగ్య సమస్యలకు గురవుతారన్నారు. మనం కొనే ప్రతి వస్తువుపై తయారు తేదీ గడువు తేదీ పరిశీలించుకొని తీసుకోవాలన్నారు. వస్తువుల, ఆహార పదార్థాల నాణ్యత ప్రమాణాలపై అవగాహన కార్యక్రమాలు ప్రతి పాఠశాలలో నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఫోరం మండల ప్రెసిడెంట్ మహేష్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ మధుకృష్ణ, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



ఆలయంలో అన్నదానం

ప్రజాశక్తి-కోవూరు : పడుగుపాడులో వెలసి ఉన్న షిరిడీ సాయిబాబా మందిరంలో చిలుక ద్వాదశి పర్వదినం సందర్భంగా ఆలయంలో స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పడుగుపాడు సొసైటీ చైర్మన్ మల్లికార్జున్‌రెడ్డి ప్రారంభించారు. కొన్ని సంవత్సరాలుగా రామిరెడ్డి భానుప్రకాష్ రెడ్డి, పద్మావతి దంపతులు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారన్నారు. కార్యక్రమంలో నేతలు మధుసూదన్‌రెడ్డి, శ్రీఖర్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, కె.తిరుపాల్‌రెడ్డి, శ్రీకాంత్, తదితరులున్నారు.

ప్రజాశక్తి-కోవూరు : శ్రీ వీరాంజనేయస్వామి దేవస్థానంలో వెలసి ఉన్న కష్ణమందిరం ప్రాంతంలో కార్తీక మాస ద్వాదశి పర్వదినం సందర్భంగా శ్రీకృష్ణపరమాత్మునికి ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజాచార్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రుత్వికులు సుబ్బయ్య స్వామి, జయప్రకాష్ స్వామి, నందకుమార్ స్వామి ఉన్నారు.

పలుచోట్ల 'ఎపికి జగనే ఎందుకు కావాలి'




సంక్షేమంలో సిఎం సరికొత్త చరిత్ర
- జెసిఎస్ కన్వీనర్ డాక్టర్ సిహెచ్ ఆదిశేషయ్య


ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సరికొత్త చరిత్ర సృష్టిస్తున్నారని ఆత్మకూరు జెసిఎస్ కన్వీనర్ డాక్టర్ సిహెచ్ ఆదిశేషయ్య అన్నారు. మున్సిపల్ కమిషనర్ బి.నాగేశ్వర రావు ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ అధ్యక్షతన శుక్రవారం ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని ఎసిఎస్ఆర్ కాలనీ సచివాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జెసిఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ సిహెచ్.ఆదిశేషయ్య మాట్లాడుతూ సిఎం జగన్‌మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు ప్రతిఒక్కరూ సహాయ సహకారాలు అందించాలన్నారు. అలాగే స్థానిక ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి మంచి ఆలోచనతో నియోజవర్గాన్ని అన్ని రకాల అభివృద్ధి పథంలో నడిపించాలని ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. కాబట్టి ఆయన గెలుపు కోసం ప్రతిఒక్కరూ కృషి చేసి మళ్లీ ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి గెలిపించుకోవాలని కోరారు. అనంతరం సచివాలయ పరిధిలో పార్టీ జెండాను ఆవిష్కరించి, స్థానిక 17, 19, 20 వార్డుల్లో ఇళ్లను సందర్శించి ప్రజలకు అందుతున్న పథకాల గురించి వివరించారు. అనంతరం 19వ వార్డులోని ముఖ్య నాయకుడు బంకా వెంకటేశ్వర్లు రెడ్డి గృహంలో వార్డు ముఖ్య నాయకులతో కలిసి ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలి అనే అంశంపై చర్చించి వారి మద్దతు కోరారు. ఈ సందర్భంగా మహిళా నాయకులు మాట్లాడుతూ రాబోవు ఎన్నికల్లో ప్రజలు జగన్ మోహన్ రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించి ఆయనకు బ్రహ్మరథం పట్టడం ఖాయమన్నారు. తాము కూడా జగన్ మోహన్ రెడ్డి గెలుపునకు నిర్విరామంగా కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు అల్లారెడ్డి ఆనంద్ రెడ్డి, యువనాయకులు నోటి వినయ్ కుమార్ రెడ్డి, పట్టణ పార్టీ ప్రముఖ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.




ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ (చేజర్ల) : రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సరికొత్త చరిత్ర సృష్టిస్తున్నారని చేజర్ల ఎంపిపి తూమాటి విజయభాస్కర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని మామూడూరు సచివాలయంలో వై ఎపి నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత సంక్షేమ పథకాల్లో అర్హుల వివరాలతో కూడిన డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. ఎంపిడిఒ ఎస్‌కె కరిముల్లా, వైసిపి నాయకులు బాలిరెడ్డి సుధాకర్ రెడ్డి, జెడ్‌పిటిసి పీర్ల పార్థసారధి, జెసీయస్ కన్వీనర్ పూనూరు గంగాధర్ రెడ్డి, సర్పంచ్ చిన్నయ్య, మండల కోఆప్షన్ సభ్యులు బషీర్, తూర్పుపల్లి ఎంపిటిసి కృష్ణారెడ్డి, రవీంద్రనాయుడు, చేజర్ల సర్పంచ్ ఆవుల వెంకటేశ్వర్లు, ఆనంద్ రెడ్డి, మస్తాన్ రెడ్డి, చిరంజీవి, జయంత్, పంచాయతీ కార్యదర్శులు శ్రీను, రామయ్య పాల్గొన్నారు.



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : పేద ప్రజల సంక్షేమం కోసం దేశంలోనే ఎక్కడా లేని విధంగా ఎన్నో వినూత్న కార్యక్రమాలను ప్రవేశపెట్టి ప్రజల ముంగిటకు అందిస్తున్న సంక్షేమ ప్రదాత సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని ఎంపిపి కేత వేణుగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని వెన్నవాడ సచివాలయంలో వై ఎపి నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా వైసిపి జెండా ఆవిష్కరించారు. ఎంపిడిఒ ఐజాక్‌ప్రవీణ్ ఆధ్వర్యంలో సర్పంచ్ జగన్నాథం లక్ష్మమ్మ అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎఒ శ్రీనివాసులు, నాయకులు, తదితరులున్నారు.



ప్రజాశక్తి-ఇందుకూరుపేట : మండలంలోని కొరుటూరు గ్రామంలో శుక్రవారం "వై ఎపి నీడ్స్ జగన్" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ గొల్లపల్లి విజయ్‌కుమార్, కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్, వైసిపి మండల అధ్యక్షులు మావులూరు శ్రీనివాసుల రెడ్డి విచ్చేశారు. ఈ సందర్భంగా కొరటూరు గ్రామంలోని వైఎస్ఆర్ విగ్రహం వద్ద వైసిపి జెండాను ఆవిష్కరించారు. అనంతరం గ్రామానికి వచ్చిన ప్రభుత్వ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించి, వైసిపి ప్రభుత్వంలో గ్రామానికి ఎన్ని పథకాల వచ్చాయో చదివి వినిపించారు. జెడ్‌పి వైస్‌చైర్మన్ శ్రీహరికోట జయలక్ష్మి, వైసిపి నాయకులు షేక్ షబ్బీర్, పామంజి శ్రీనివాసులు, ఎంపిటిసి స్వర్ణ శ్రీనివాసులు రెడ్డి, తుమ్మల ప్రసాద్ యాదవ్, తిరుమల రావు, బీవి రమణయ్య, సోషల్ మీడియా కోఆర్డినేటర్ సురేష్ పాల్గొన్నారు.



ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని బ్రాహ్మణపల్లి సచివాలయంలో వై ఎపి నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని ఇఒపిఆర్‌డి మస్తాన్ ఖాన్ ప్రారంభించారు. అనంతరం ఆయన సచివాలయంలో డిస్‌ప్లే ఏర్పాటు చేసి జగనన్న పేదల సంక్షేమమే ధ్యేయంగా అమలు చేసి పథకాల రూపంలో లబ్ధిదారులకు, ప్రత్యక్షంగా, పరోక్షంగా అందిన నగదు వివరాలను వివరించారు. ఈ సందర్భంగా వైసిపి జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ శ్రీనివాసులు యాదవ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మేనిఫెస్టోలో చెప్పినవే కాకుండా ప్రజల సంక్షేమం కోసం అనేక బృహత్తరమైన కార్యక్రమాలు చేపట్టారన్నారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ సుబ్బిరెడ్డి, సర్పంచ్ ఓబులేసు, పంచాయతీ కార్యదర్శి ప్రతాప్, సచివాలయ కన్వీనర్లు, గృహసారధులు, వలంటీర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రజాశక్తి-విడవలూరు : ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనలోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమవుతుందని గ్రామపెద్ద, వైసిపి సీనియర్ నాయకుడు కొండూరు వెంకటసుబ్బారెడ్డి, మండల గౌరవ అధ్యక్షుడు నవీన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ముదివర్తి సచివాలయంలో స్థానిక నాయకుడు కొండూరు వెంకటసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన వై ఎపి నీడ్స్ జగన్ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. పార్టీ జెండాను ఎగురవేసి సచివాలయంలో సంక్షేమ పథకాల ఫ్లకార్డులను ఆవిష్కరించారు. వలంటీర్లు, సచివాలయ సిబ్బంది ప్రతి ఒక్కరూ సంక్షేమ పథకాల గురించి ప్రజలకు తెలియజేయాలన్నారు. మాట్లాడుతూ ఎన్ని ప్రభుత్వాలు మారినా ఈ ముఖ్యమంత్రి చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి పథకాలు ఎవరూ చేయలేదన్నారు. చేస్తున్న అభివృద్ధిని గుర్తుపెట్టుకుని ప్రతిఒక్కరూ రానున్న ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పూండ్ల అచ్యుత్‌రెడ్డి, నాయకులు కొండూరు లక్ష్మీనారాయణ రెడ్డి, ఎంపిడిఒ శ్రీనివాసులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.



వరి పంటలు పరిశీలన

ప్రజాశక్తి-మర్రిపాడు : కృషి విజ్ఞాన కేంద్రం సస్యరక్షణ శాస్త్రవేత్త డాక్టర్ డి.విజయ్ కుమార్ నాయక్ శుక్రవారం వరి పంటలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారుమడి దశలోనే వివిధ రకాల పురుగుల ఉధృతి ఎక్కువగా ఉందని శాస్త్రవేత్తల సలహాలు సూచనలు పాటించాలని సూచించారు. నారుమడిలో సుడి దోమ తీవ్రత ఎక్కువగా గమనించామని దాని నివారణకు పలు సూచనలు చేశారు. వ్యవసాయ అధికారి రాజ్‌కుమార్, గ్రామీణ వ్యవసాయ అధికారి సుమలత, రావెప్ ప్రోగ్రామ్‌కు వచ్చిన తిరుపతి వ్యవసాయ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

In The Court of The 1st Addl. Junior Civil Judge : Nellore

O.S.No. 649 / 2019

M/s. Corporation Bank, Magunta Layout Branch, Rep.by its Branch Manager, Nellore, SPSR Nellore District. - Plaintiff

Vs

1. Vasantha Lakshmi Adala - Defendant

Notice to Defendant

Vasantha Lakshmi Adala,
W/o **A. Sudheer,** Flat No.612,
Sri Sai Naveen Paradise Apartment,
8th Street, Ramji Nagar, Children Park,
Chinnareddypalem, Nellore City,
SPSR Nellore District.

పై నెంబరు కేసులో వాది మీమీద పై వారి కోర్టు లో బ్యాంక్‌లోన్ రాబట్టుకొనుటకు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం తే **19-12-2023** దిన వాయిదా ఉన్నది. ఆరోజు **ఉదయం 10.30 గం॥లకు** మీరు స్వయంగా గాని వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

దామిశెట్టి సుభాషిణి, M.A., L.L.M., P.hd.,
వాది తరపు న్యాయవాది, నెల్లూరు.